విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలందించాలి

– ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

మామిళ్లగూడెం, అక్టోబర్ 8 : రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ అధికారులతో విద్యుత్‌శాఖ పనితీరుపై టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ భారీ వర్షాలు, వరదల సమయంలో విద్యుత్ సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. గృహజ్యోతికి సంబంధించి 200యూనిట్ల లోపు ఉన్నవారికి ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నామన్నారు. ఖమ్మం సర్కిల్ పరిధిలో 26లక్షల మంది వినియోగదారులు ఉన్నారని తెలిపారు. సాంకేతికరంగంలో వస్తున్న మార్పులు గమనించి దానికి అనుగుణంగా శిక్షణ పొందాలన్నారు. విద్యుత్‌శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులకు త్వరలో నోటిఫికేషన్ జారీ చేస్తామని తెలిపారు. విద్యుత్ సంబంధ ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 1912కి ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు. టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ వరదల కారణంగా రూ.30 కోట్లకు నష్టం వాటిల్లిందన్నారు. ఓవర్ లోడ్ ఉన్నచోట 43శాతం సామర్థ్యం పెంచామని తెలిపారు. భారీ వర్షాల్లో సేవలందించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందించారు. సమావేశంలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, రాందాస్‌నాయక్, ఇన్‌చార్జి హెచ్ఆర్ డైరెక్టర్ అశోక్‌కుమార్, ప్రాజెక్టు డైరెక్టర్ సదర్‌లాల్, ఫైనాన్స్ డైరెక్టర్ తిరుపతిరెడ్డి, ఆపరేషన్స్ డైరెక్టర్ మధుసూదన్, సీజీఎంలు రాజు చౌహాన్, కిషన్, కెన్ గుట్ట, బిక్కం సింగ్, సర్కిల్ ఎస్ఈలు పాల్గొన్నారు.

స్నానాల లక్ష్మీపురంలో డిప్యూటీ సీఎం పర్యటన

వైరాటౌన్, అక్టోబర్ 8: వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. స్వగ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో రూ.3.20 కోట్లతో కళ్యాణ మండపంతో పాటు పలు అభివృద్ధి పనుల ఏర్పాటును డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ ఏర్పాటు చేసిన మ్యాప్‌ను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, నాయకులు నూతి సత్యనారాయణ, ఏదునూరి సీతారాములు, దొడ్డా పుల్లయ్య, మల్లు రామకృష్ణ, అడుసుమల్లి గణేష్, సూరపనేని నాగేశ్వరరావు, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏసీపీ రెహమాన్, ఎండోమెంట్ డీఈ, ఎండోమెంట్ ఏసీ, ఈవో చంద్రశేఖర్ శర్మ, ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజు పాల్గొన్నారు.

బతుకమ్మ ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర

జడ్పీ మాజీ చైర్మన్ లింగాల, కొండబాల

మాట్లాడుతున్న లింగాల కమల్‌రాజు, కొండబాల కోటేశ్వరరావు

మధిర, అక్టోబర్ 8 : గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో మహిళలు ఎంతో వైభవంగా బతుకమ్మ పండుగను జరుపుకుంటే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పండుగ ప్రాధాన్యతను, వైభవాన్ని తగ్గించే కుట్ర చేస్తున్నదని జడ్పీ మాజీ చైర్మన్, మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి లింగాల కమల్‌రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు ఆరోపించారు. మధిరలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహిళలందరూ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుకునేలా గత కేసీఆర్ ప్రభుత్వం సహకరించిందన్నారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చీరలు, రైతులకు రైతుబంధు, రుణ మాఫీ చేయడంలో అనంతరం మహిళలు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడుతూ పాటలు పాడారు. కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు, బిచ్చల తిరుమలరావు, యన్నంశెట్టి అప్పారావు, అరిగె రజిని, బొగ్గుల పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

కొత్త టీచర్లొస్తున్నారు..!

- నేడు హైదరాబాద్‌లో నియామకపత్రాల అందజేత
- ఖమ్మంజిల్లా నుంచి 520మంది అభ్యర్థుల పయనం
- 4 పల్లె వెలుగులు, 9 ఎక్స్‌ప్రెస్ బస్సుల ఏర్పాటు

ఎస్‌జీటీ తెలుగు	315	ఎస్ఏ హిందీ	9
ఎస్‌జీటీ ఉర్దూ	6	ఎస్ఏ గణితం	35
ఎల్‌పీ హిందీ	10	ఎస్ఏ ఫిజికల్ ఎడ్యుకేషన్	4
ఎల్‌పీ తెలుగు	7	ఎస్ఏ ఫిజిక్స్	1
పీఈటీ	10	ఎస్ఏ సోషల్	58
ఎస్ఏ బయలాజీ	41	ఎస్ఏ తెలుగు	15
ఎస్ఏ ఇంగ్లిష్	9		

ఖమ్మం ఎడ్యుకేషన్, అక్టోబర్ 8 : ఖమ్మం జిల్లాకు కొత్త టీచర్లు వస్తున్నారు.. జిల్లా నుంచి ఉద్యోగం సాధించిన డీఎస్సీ అభ్యర్థులు నియామక పత్రాలు అందుకునేందుకు బుధవారం హైదరాబాద్ తరలివెళ్తున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను విద్యాశాఖాధికారులు సిద్ధం చేశారు. బుధవారం ఉదయం 5గంటల వరకు కొత్త కలెక్టరేట్‌కు అభ్యర్థులు చేరుకోవాలని, అల్పాహారం అనంతరం బస్సులు ప్రారంభమవుతాయని సమాచారం అందించారు. ఖమ్మం నుంచి ఎల్‌బీ స్టేడియానికి 13 బస్సులు కేటాయించారు. వీటిలో 4 పల్లె వెలుగు బస్సులు కాగా, 9 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉన్నాయి. ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనం అందించేందుకు ఖమ్మం నగరానికి చెందిన వ్యక్తికే కాంట్రాక్ట్ బాధ్యతలు అప్పగించారు.

ఫోన్, ఎస్ఎంఎస్ ద్వారా సందేశం..

జిల్లా నుంచి 520మంది అభ్యర్థులు ఉద్యోగాలు సాధించారు. 1:1 నిష్పత్తిలో మంగళవారం ఉదయానికి జిల్లా విద్యాశాఖా కార్యాలయానికి జాబితా రాగా, దానిని డీఈవో, కలెక్టర్ అనుమతితో సంబంధిత అభ్యర్థులకు ఫోన్‌తోపాటు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం ఇచ్చారు. సూపరింటెండెంట్ చావా శ్రీను ఆధ్వర్యంలో ఐదుగురు సిబ్బంది మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో పాటు ఏఏ పత్రాలు తెచ్చుకోవాలో వివరించారు.

ఎల్‌బీ స్టేడియంలో మూడు కౌంటర్లు...

ఎల్‌బీ స్టేడియానికి చేరుకున్న ఖమ్మం అభ్యర్థులకు వీలుగా మూడు కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో కౌంటర్లులో ఇద్దరు అధికారులు, ఒక్క క్లర్క్ ఇన్‌చార్జిగా ఉంటారు. వీరు సబ్జెక్ట్‌ల వారిగా స్కూల్ అసిస్టెంట్స్, ఎస్‌జీటీలు, ఇతర కేటగిరిలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి నియామకపత్రాలు అందించనున్నారు.

ఐడీ కార్డు..

ఎంపికైన అభ్యర్థులకు బస్సులు ప్రారంభమయ్యే సమయానికి కలెక్టరేట్ వద్ద ఐడీ కార్డులు అందించనున్నారు. అందుకు అనుగుణంగా అభ్యర్థులు నూతన పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు మూడు తీసుకురావాలని డీఈవో సోమశేఖరశర్మ సూచించారు. ఒక్కో బస్సుకు ఒక్క ఎంఈవో, కానిస్టేబుల్, క్లర్క్ ఇన్‌చార్జిగా వ్యవహరించనున్నారు. అభ్యర్థులకు నాణ్యమైన అల్పాహారం, భోజనం అందించేందుకు రూ.300 అంచనాతో కాంట్రాక్ట్‌కు అప్పగించారు. 13 మంది పోలీసుల్లో 9మంది పురుషులు కాగా నలుగురు మహిళా పోలీసులు ఉన్నారు.

మంత్రిగారూ.. తడిచిన ధాన్యాన్ని కొనిపించండి..

పొంగులేటికి రాకాశితండా రైతుల మొర

తిరుమలాయపాలెంలో మంత్రికి తమ సమస్యలను వివరిస్తున్న ప్రజలు

తిరుమలాయపాలెం, అక్టోబర్ 8: 'మంత్రి గారూ.. తడిచిన ధాన్యాన్ని కొనిపించండి సారూ..' అంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మండలంలోని రాకాశితండా రైతులు మొరపెట్టుకున్నారు. అభివృద్ధి పనుల ప్రారంభం నిమిత్తం తిరుమలాయపాలేనికి మంగళవారం వచ్చిన ఆయనను రాకాశితండా రైతులు కలిశారు. 'ఇటీవలి ఆకేరు వరదలకు మా ఊరంతా మునిగిపోయింది. ఇళ్లలోని ధాన్యమంతా తడిచిపోయింది. అలా తడిచిన ధాన్యాన్ని తొలుత కలెక్టర్ గారూ, తరువాత మీరూ చూశారు. ఆ ధాన్యాన్ని కొనాలంటూ మొదట కలెక్టర్.. సంబంధిత అధికారులను ఆదేశించారు. తరువాత మీరు కూడా చూశారు. దానిని కొనుగోలు చేయాలంటూ కలెక్టర్‌ను సైతం కోరారు. కానీ ఇప్పటి వరకూ అధికారులెవరూ రాలేదు. మా ధాన్యాన్ని కొనలేదు. ఇప్పటికైనా మీరు చొరవ చూపి మా ధాన్యాన్ని కొనిపించండి సారూ..' అంటూ మొరపెట్టుకున్నారు. వరదల్లో ఇళ్లు మునిగి ధాన్యం తడిచిన అంశాలపై పత్రికల్లో ప్రచురితమైన కథనాలను కూడా మంత్రికి చూపించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ.. 'ఈ ధాన్యాన్ని వెంటనే తూకం వెయించి కొనుగోలు చేయండి' అంటూ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం, తమ గ్రామాల్లో నెల రోజులుగా మిషన్ భగీరథ నీళ్లు సరఫరా కావడం లేదంటూ కాకరవాయి, బీరోలు గ్రామాల ప్రజలు మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి స్పందిస్తూ.. 48 గంటల్లో ఆయా గ్రామాల్లో నీటి సరఫరాను పునరుద్ధరించకపోతే చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు.

గంజాయి విక్రయదారులపై కేసు

- రూ.1.46 లక్షల విలువ చేసే గంజాయి, ఒక కారు, రెండు బైక్‌లు, 5 సెల్‌ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన కల్లూరు ఏసీపీ రఘు

మాట్లాడుతున్న కల్లూరు ఏసీపీ రఘు, పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి, కారు, బైక్‌లు

సత్తుపల్లిటౌన్, అక్టోబర్ 8 : ఆంధ్రా ప్రాంతం నుంచి గంజాయిని అక్రమంగా తరలించి సత్తుపల్లి ప్రాంతంలో విక్రయిస్తున్న 11 మంది యువకులను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు కల్లూరు ఏసీపీ రఘు తెలిపారు. మంగళవారం సత్తుపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో టౌన్ సీఐ కిరణ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. 20 రోజుల క్రితం సత్తుపల్లి మండలం కిష్టారానికి చెందిన పాశం వెంకటశివరామకృష్ణ, అదే మండలం ద్వారకాపురి కాలనీకి చెందిన కొమ్ము మనోవర్ధన్, సత్తుపల్లి హాస్టల్ రోడ్డులో ఉంటున్న ఆరుమళ్ల తరుణ్, వేల్పుల పుల్లారావులు కలిసి ఏపీ రాష్ట్రం చింతలపుడి మండలం సీతానాగారంలో ఒక బైక్‌ను దొంగిలించారు. ఆ బైక్‌తోపాటు మరో బైక్‌పై ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాల బోర్డర్‌లోని ఆవులపాకలో ఉంటున్న భగవాన్ అనే వ్యక్తి వద్ద మూడు కేజీల గంజాయి కొనుగోలు చేసి సత్తుపల్లికి తీసుకొచ్చారు. అందులో కొంత వినియోగించి.. మరికొంత గంజాయిని ఖర్చుల కోసం ప్యాకెట్లలో పెట్టి ఒక్కో ప్యాకెట్‌కు రూ.500 చొప్పున విక్రయించేవారు. ఈ క్రమంలో విక్రయానికి సహకరించిన సత్తుపల్లి మండలం కిష్టారం గ్రామానికి చెందిన కువ్వారపు దివాకర్ వీరి నుంచి గంజాయి కొనుగోలు చేసి తన స్నేహితులకు అమ్మడంతోపాటు తెలిసిన వారిని గంజాయి కోసం శివరామకృష్ణ వద్దకు పంపుతుంటాడు. దీంతో సత్తుపల్లి మండలం తాళ్లమడ గ్రామానికి చెందిన నున్నా నవీన్, సత్తుపల్లికి చెందిన వెలిశాల వినయ్‌లు శివరామకృష్ణ వద్ద అరకేజీ గంజాయి కొనుగోలు చేశారు. అయితే పది రోజుల తర్వాత శివరామకృష్ణ, కొత్తపల్లి రత్నబాబు, పువ్వాడపు నితీన్‌కుమార్, కొమ్ము మనోవర్ధన్, రామాల కార్తీక్, పాలకుర్తి రాజేశ్‌లు ఒక కారును అద్దెకు తీసుకొని కారుతోపాటు బైక్‌పై ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాల బోర్డర్‌లో ఉన్న భగవాన్ వద్దకు మళ్లీ వెళ్లి 4 కేజీల గంజాయి కొనుగోలు చేశారు. తిరిగొచ్చే క్రమంలో పోలీసుల తనిఖీలు ఎక్కువగా ఉండడంతో భద్రాచలం సమీపంలో కారుతోపాటు గంజాయిను దాచిపెట్టి వచ్చారు. కొద్ది రోజుల తర్వాత గంజాయిని తీసుకొచ్చే క్రమంలో సత్తుపల్లి మండలం మేడిశెట్టి వారిపాలెం వద్ద సత్తుపల్లి పోలీసులకు పై ఆరుగురు యువకులు చిక్కారు. అప్పటి నుంచి పోలీసులు సత్తుపల్లి ప్రాంతంలో గంజాయి ఎవరెవరికి సరఫరా చేశారు. విక్రయించారనే కోణంలో విచారణ ప్రారంభించారు. సత్తుపల్లి ప్రాంతానికి చెందిన 82 మంది యువకులు గంజాయి కొనుగోలు చేశారని విచారణలో తేలడంతో పోలీసులు ఒక్కొక్కరిని పిలిచి విచారించారు. ఇందులో 71 మంది మేజర్లు ఉండగా, 11 మంది మైనర్లు ఉన్నారు. గంజాయి వినియోగించిన వారికి కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించారు. గంజాయి విక్రయిస్తున్న 11 మందిపై కేసు నమోదు చేసి, వారి నుంచి రూ.1.46 లక్షల విలువ చేసే గంజాయిని, ఒక కారు, రెండు బైక్‌లు, 5 సెల్‌ఫోన్లను సత్తుపల్లి పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ వివరించారు. కాగా.. గంజాయి కేసును పూర్తిస్థాయిలో విచారణ చేసిన టౌన్ సీఐ కిరణ్‌ను, సిబ్బందిని ఏసీపీ రఘు అభినందించారు.

వాణిజ్య

సామ్‌సంగ్ టాప్

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ సామ్‌సంగ్ మరోసారి సత్తాను చాటింది. ప్రస్తుత పండుగ సీజన్ తొలి విడుతలో కంపెనీ మొబైళ్లకు కొనుగోలుదారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సీజన్‌లో అమ్ముడైన ఫోన్లలో 20 శాతం మార్కెట్ వాటాతో సామ్‌సంగ్ తొలిస్థానంలో నిలిచిందని టెక్ ఇన్‌సైట్స్ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. అలాగే సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 6 వరకు కేవలం 11 రోజుల్లోనే 10 లక్షలకు పైగా ఐఫోన్లు కొనుగోలు చేశారు. అత్యధికంగా అమ్ముడైన ఫోన్లలో గెలాక్సీ ఎం35, గెలాక్సీ ఎస్23, గెలాక్సీ ఏ14, గెలాక్సీ ఎస్23 ఎఫ్ ఈలు ఉన్నాయి. బిగ్ బిలియన్ డేస్ పేరుతో ఫ్లిప్‌కార్ట్ ప్రత్యేక ఆఫర్లు ప్రకటించగా, అమెజాన్ ఇండియన్ ఫెస్టివల్ పేరుతో ఆఫర్లను తీసుకొచ్చాయి.

టాటా టెక్నాలజీస్‌తో బీఎండబ్ల్యూ జట్టు

ముంబై, అక్టోబర్ 8: టాటా టెక్నాలజీస్, బీఎండబ్ల్యూ గ్రూప్ జట్టు కట్టాయి. మంగళవారం తమ జాయింట్ వెంచర్ (జేవీ)ను అధికారికంగా ప్రకటించాయి. బీఎండబ్ల్యూ టెక్ వర్క్స్ ఇండియా పేరిట ఈ జేవీని తెచ్చారు. సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికిల్స్ (ఎస్‌డీవీ)సహా ఆటోమోటివ్ సాఫ్ట్‌వేర్, ఐటీ వ్యాపారం కోసం డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ సొల్యూషన్స్‌ను ఇది అభివృద్ధి చేయనున్నది. కాగా, 100 మంది ఉద్యోగులతో ఇది మొదలు కానున్నది. పుణె, బెంగళూరు, చెన్నై ఆధారంగా కార్యకలాపాలు సాగుతాయి.

ఎఫ్ఎంసీజీపై పామాయిల్ పిడుగు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: అంతర్జాతీయ మార్కెట్లో భగ్గుమంటున్న పామాయిల్ ధరలు దేశీయ ఎఫ్ఎంసీజీ రంగ సంస్థల లాభాలపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపనున్నది. సెప్టెంబర్ త్రైమాసికంలో ఆయా సంస్థల లాభాలు భారీగా తగ్గే అవకాశాలున్నాయని సర్వే వెల్లడించింది. ఒకవైపు పామాయిలు ధరలు, మరోవైపు ఉత్పత్తి వ్యయం, ప్రకటనలకోసం అధికంగా నిధులు వెచ్చించడంతో మార్జిన్లు, లాభాలపై ప్రతికూల ప్రభావం పడనున్నది. గోద్రెజ్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్, డాబర్, మారికోలు తమ లాభాలు ఏడాది కనిష్ఠ స్థాయికి పడిపోయే అవకాశాలున్నాయని పేర్కొన్నాయి.

హైదరాబాద్‌లో 'రియల్' డౌన్

19 శాతం తగ్గిన ఇండ్ల అమ్మకాలు దేశీయ ప్రధాన నగరాల్లోనే అత్యధికం

జూలై-సెప్టెంబర్‌లో 11,564 యూనిట్లకే పరిమితం ప్రాప్‌టైగర్ తాజా సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: రాష్ట్ర రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగమనంలోకి జారుకున్నది. హైదరాబాద్‌లో వరుసగా పడిపోతున్న ఇండ్ల అమ్మకాలు దీన్నే సూచిస్తున్నాయి మరి. ఈ ఏడాది జూలై–సెప్టెంబర్ త్రైమాసికంలోనూ గృహ విక్రయాలు నీరసంగానే సాగాయి. ప్రముఖ రియల్ ఎస్టేట్ బ్రోకరేజీ వేదిక ప్రాప్‌టైగర్.కామ్ మంగళవారం దేశీయ రెసిడెన్షియల్ మార్కెట్‌పై 'రియల్ ఇన్‌సైట్' పేరిట విడుదల చేసిన నివేదిక ప్రకారం.. గత నెల సెప్టెంబర్‌తో ముగిసిన 3 నెలల్లో హౌజింగ్ సేల్స్ ఏకంగా 19 శాతం దిగజారాయి. దేశంలోని 7 ప్రధాన నగరాల్లో ఇదే అత్యధికం కావడం గమనార్హం. నిరుడు జూలై–సెప్టెంబర్‌లో 14,191 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. ఈ ఏడాది ఇదే సమయంలో 11,564 యూనిట్లకే పరిమితమయ్యాయి.

బయ్యర్లలో తగ్గిన ఆసక్తి

గత ఏడాదిదాకా హైదరాబాద్‌లో పరుగులు పెట్టిన స్థిరాస్తి మార్కెట్.. ఇప్పుడు పడకేసింది. ప్రస్తుతం కొనుగోలుదారుల్లో ఇండ్లను కొనాలన్న ఆసక్తే కనిపించట్లేదని వ్యాపారులు చెప్తున్నారు. మార్కెట్‌లో నెలకొన్న ఇబ్బందికర పరిస్థితులు ఒక కారణమైతే.. రుణ లభ్యత కఠినం కావడం మరో కారణమని వారు అంటున్నారు. కాగా, పరిస్థితులు ఇలాగే సాగితే కేవలం నిర్మాణ రంగమేగాక, దాని అనుబంధ రంగాలూ సంక్షోభంలోకి జారుకుంటాయని ఇండస్ట్రీ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

హైడ్రా ఎఫెక్ట్

రాష్ట్ర రియల్ ఎస్టేట్ రంగంలో హైడ్రా ప్రకంపనల్ని సృష్టిస్తున్నది. హైదరాబాద్‌లో తెచ్చిన హైడ్రా.. ఇతర నగరాల్లోని లావాదేవీలపైనా గట్టి ప్రభావాన్నే చూపుతున్నది. ఇక రాజధానిలోనైతే హైడ్రా దెబ్బకు బయ్యర్లు.. ముఖ్యంగా ఎగువ మధ్యతరగతి వర్గాలు ఇండ్లు, ఫ్లాట్లు, ప్లాట్లు కొనాలనే ఆలోచనే వాయిదా వేసుకుంటున్నారు. దీంతో కొత్త నిర్మాణాలన్నీ ఆగిపోయాయి. ఇప్పటికే పూర్తయిన ఇండ్లనూ కొనే వారు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడుల్ని రాబట్టుకొనేందుకు తక్కువ ధరలకు ఇస్తామన్నా ఆదరణే కరువైపోయింది. ఫలితంగా రియల్టర్లు ఆందోళన, ఆవేదన చెందుతున్నారు.

దేశవ్యాప్తంగా..

హైదరాబాద్‌సహా మొత్తం దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ప్రాప్‌టైగర్.కామ్ తాజా సర్వే జరిగింది. ఇందులో ఢిల్లీ–ఎన్‌సీఆర్ మినహా మిగతా 7 నగరాల్లోనూ హౌజింగ్ సేల్స్ పతనమైనట్టు స్పష్టమైంది. అయితే టాప్–7 నగరాల్లో హైదరాబాద్‌లోనే అత్యధికంగా ఇండ్ల అమ్మకాలు తగ్గినట్టు తేలింది. కాగా, ఢిల్లీ–ఎన్‌సీఆర్‌లో 29 శాతం విక్రయాలు పెరిగాయి. గతంతో పోల్చితే 7,800 యూనిట్ల నుంచి 10,098 యూనిట్లకు ఎగిశాయి. కోల్‌కతాలో గరిష్ఠంగా 22 శాతం క్షీణించాయి. 3,607 యూనిట్ల నుంచి 2,796 యూనిట్లకు పడిపోయాయి. ఇక బెంగళూరులో 11 శాతం, అహ్మదాబాద్‌లో 9 శాతం, చెన్నైలో 8 శాతం, పుణెలో 3 శాతం, ముంబైలో 1 శాతం చొప్పున సేల్స్ దిగజారాయి.

బీవైడీ సరికొత్త ఈవీ

సింగిల్ చార్జింగ్‌తో 530 కిలోమీటర్లు..

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..దేశీయ మార్కెట్లోకి మరో మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈమ్యాక్స్ 7 రూ.26.9 లక్షల నుంచి రూ.29.9 లక్షల మధ్యలో లభించనున్నది. వీటిలో ఆరుగురు కూర్చోవడానికి వీలుండే మాడల్ ధర రూ.26.90 లక్షలు, ఏడు సీట్ల మాడల్ ధర రూ.27.50 లక్షలు, సూపరియర్ మాడల్ రూ.29.30 లక్షల నుంచి రూ.29.90 లక్షల మధ్యలో లభించనున్నది. దీంట్లో 55.4 కిలోవాట్ల బ్యాటరీ ప్రీమియం మాడల్ సింగిల్ చార్జింగ్‌తో 420 కిలోమీటర్లు ప్రయాణించనుండగా, అలాగే 71.8 కిలోవాట్ల బ్యాటరీ కలిగిన మాడల్ 530 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. 10.1 సెకండ్లలో 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకోనున్న ఈ కారు గంటకు 180 కిలోమీటర్లు ప్రయాణించనున్నది. ఆటోమేటిక్ క్లైమెట్ కంట్రోల్, వైర్‌లెస్ చార్జర్, ఎయిర్ ప్యూరిఫైర్, మూడు ఎయిర్‌బ్యాగ్‌లు వంటి ఫీచర్స్ ఉన్నాయి. ఈ సందర్భంగా బీవైడీఇండియా హెడ్ రాజీవ్ చౌహాన్ మాట్లాడుతూ..దేశీయంగా ప్రవేశపెట్టిన నూతన ఈవీ పాలసీలో ప్రయోజనాలు పొందడానికి దరఖాస్తు చేసుకునే అవకాశాలు లేవని స్పష్టం చేశారు.

ఈసారి కూడా వడ్డీరేట్లు యథాతథమే!

న్యూఢిల్లీ, అక్టోబర్ 8: ఈసారి కూడా రిజర్వుబ్యాంక్ వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలున్నాయి. దేశవ్యాప్తంగా కూరగాయల ధరలు భగ్గుమంటుండటంతో ఆహార ద్రవ్యోల్బణ సూచీ గరిష్ఠ స్థాయిలోనే నమోదవుతుండటంతో బుధవారం ప్రకటించనున్న తన పరపతి సమీక్షలో వడ్డీరేట్లను యథాతథంగా ఉంచే అవకాశాలున్నాయని ఇండస్ట్రీ వర్గాలు అంచనావేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి మాత్రం వడ్డీరేట్లను అర శాతం తగ్గించేందుకు ఆస్కారం ఉన్నదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ ఎండీ, సీఈవో ధీరజ్ రెల్లి తెలిపారు. వరుసగా పది సమీక్షలో వడ్డీరేట్లను ముట్టుకోకపోవడంతో రెపోరేటు 6.50 శాతం వద్ద కొనసాగుతున్నది. దేశ ఆర్థిక వ్యవస్థ ఆందోళనకరంగా ఉండటం, పశ్చిమ దేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడంతో చమురు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉన్నదని, ఈ నేపథ్యంలో వచ్చే రెండు సమీక్షల్లో ప్రస్తుత రేట్లను కొనసాగించే అవకాశాలున్నాయన్నారు. తొలి త్రైమాసికంలో వృద్ధి 7.5 శాతం సాధించింది.

హైదరాబాద్‌లో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్

హైదరాబాద్, అక్టోబర్ 8(నమస్తే తెలంగాణ): హైదరాబాద్ శివార్లో ప్రత్యేకంగా తైవాన్ పరిశ్రమ పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఓ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దండుమల్కాపూర్‌కు సమీపంలో ఈ పార్క్‌ను ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఇందుకు సంబంధించి తైవాన్ చాంబర్ ఆఫ్ కామర్స్(టీసీసీ) ఉపాధ్యక్షుడు సైమన్ లీ, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి మంగళవారం టీజీఐఐసీ కార్యాలయంలో ద్వైపాక్షిక ఒప్పందంపై సంతకాలు చేశారు. దండుమల్కాపూర్ సమీపంలో ఇప్పటికే ఉన్న 600 ఎకరాల ప్రభుత్వ భూమితోపాటు మరో 400 ఎకరాలు సేకరించి మొత్తం వెయ్యి ఎకరాల్లో ఈ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని గత కేసీఆర్ ప్రభుత్వం ప్రతిపాదనలు చేసింది. తైవాన్ నుంచి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఈ ఒప్పందం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. హైదరాబాద్‌లో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఇప్పటికే రూపకల్పన జరిగిందని, పెట్టుబడిదారులతో సమావేశాలు, రాష్ట్రాన్ని అంతర్జాతీయంగా ప్రమోట్ చేయడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

హమ్మయ్య..కోలుకున్నాయి

సెన్సెక్స్ 584, నిఫ్టీ 217 పాయింట్ల లాభం • 7.5 లక్షల కోట్లు పెరిగిన మదుపరుల సంపద



ముంబై, అక్టోబర్ 8: దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలకు బ్రేక్‌పడింది. వరుసగా ఆరు రోజులుగా భారీగా నష్టపోయిన సూచీలు తిరిగి కోలుకున్నాయి. బ్లూచిప్ సంస్థల షేర్లకు లభించిన మద్దతుకు తోడు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు సూచీలను ముందువైపుకు నడిపించ